

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 20, ఏప్రిల్ 2025 8 పేజీలు

కాలుష్య రహిత జిల్లాగా కడప..!

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- స్వచ్ఛ దివస్‌లో భాగంగా.. కడప నగరంలో 'ఈ-చెక్' కార్యక్రమానికి శ్రీకారం
- 7 రోడ్స్ నుండి 1 టౌన్ సర్కిల్ వరకు సాగిన స్వచ్ఛతా ర్యాలీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. ప్రభుత్వ విప్, కడప నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డితో కలిసి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి 'ఈ-చెక్' (ఎలెక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) కార్యక్రమాన్ని కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసీ అదితిసింగ్, తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప 7 రోడ్స్ నుండి స్వచ్ఛత ర్యాలీని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించగా... 1 టౌన్ సర్కిల్ వరకు సాగిన స్వచ్ఛతా ర్యాలీలో అధికారులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ శనివారాన్ని 'ఈ-చెక్' థీమ్ తో మనం వాడిన ఎలెక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను సేకరించే కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతూనే ఉంటారని, వాటి వ్యర్థాలను మన నివాస ప్రదేశాల్లో ఉంచుకోవడం ఎంతో ప్రమాదకరం అన్నారు. మన పరిసరాలను కూడా అవి విషపూరితం చేస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ప్రతి ఇళ్ళూ, ప్రతి కార్యాలయం, ప్రతి వాణిజ్య సముదాయంలో ఈ ఎలెక్ట్రానిక్ వ్యర్థం సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా.. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ... ప్రతి నెల మూడవ

2లో

ఉద్యానవన రైతులను వెంటాడుతున్న పెనుగాలులు

విశాలాంధ్ర-లింగాల: అరటి రైతులు పెనుగాలులు వెంటాడుతూనే ఉన్నాయి. వరుసగా మూడు పర్యాయాలు సంభవించిన ఈదురుగాలులను చూస్తే అరటి రైతులకు ఇంకా ప్రకృతి వైపరీత్యాల గండం తప్పిపోలేదనిపిస్తోంది. తాజాగా శుక్రవారం రాత్రి మరోసారి పెనుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈ ఈదురుగాలులు అరటి రైతులకు శాపంగా మారాయి. లింగాల మండలంలో శుక్రవారం రాత్రి వీచిన పెనుగాలులకు కర్ణపాపాయ పల్లె, బోనాల, అంకెవని పల్లె, కామ సముద్రం ప్రాంతాల్లో సుమారు 150 ఎకరాల్లోని అరటి పంట, 5 ఎకరాల్లోని బొప్పాయి పంటలు

2లో

ఎలక్ట్రానిక్ వ్యర్థాల శాస్త్రీయ తొలగింపుపై అవగాహన ఉండాలి

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: ఎలక్ట్రానిక్ వ్యర్థాల శాస్త్రీయ తొలగింపుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎస్‌హెచ్‌జి గ్రూపుల ద్వారా ఈ-వ్యర్థాల సేకరణ జరుగుతుందని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి వద్ద ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం అనే కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంద న్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం అనే థీమ్తో అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని 4 మున్సిపాలిటీలు, పెద్ద పంచాయతీలలో ప్రతిరోజు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ జరుగుతుందన్నారు. మిగిలిన పంచాయతీలలో వారానికి ఒకసారి లేదా నెలకు ఒకసారి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువుల రీసైక్లింగ్ ద్వారా ఆదాయాన్ని సంపాదించొచ్చు అన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్

2లో

కాలుష్య రహిత జిల్లాగా కడప

(మొదటి పేజీ తరువాయి) శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రా దివస్ గా... నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదికూడా.. మన జిల్లా నుండే మూడు నెలల క్రితం అమలు కావడం శుభపరిణామం అన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా, మన జిల్లాను స్వచ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ మాసం లో 'ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్' (ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి ప్రోగు చేసేందుకు కడప మున్సిపాలిటీలో ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేశామని, నగరంలోని నివాసాల నుండి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరణ కేంద్రంలో అందజేయాలన్నారు. ఎలెక్ట్రానిక్ వేస్ట్ మొత్తాన్ని పునర్వినియోగం చేసేలా.. ప్రత్యేక పద్ధతుల ద్వారా ప్రాసెసింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించడం ద్వారా.. మన ఇంట్లో స్థలం కలిసి రావడంతో పాటు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పగలం అన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న పెనుగాలులు

(మొదటి పేజీ తరువాయి) ధ్వంసమైనట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. అదే విధంగా, కర్ణపాపాయ పల్లి పరిధిలో మూడు విద్యుత్ స్తంభాలు, ఒక పెద్ద వృక్షం నేలకూలింది. ఇప్పటికే మూడు పర్యాయాలు ప్రకృతి వైపరీత్యాలు అరటి రైతులను కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. ముమ్ముందు మరెంతటి బీభత్సాన్ని సృష్టిస్తాయోనన్న ఆందోళన అరటి రైతులను వెంటాడుతోంది. వేలాది రూపాయలు పెట్టుబడి వినియోగించి కంటి రెప్పలా కాపాడుకున్న అరటి తోటలు నేలమట్టంకావడం రైతులు జీర్ణించుకోలేకున్నారు. పెనుగాలుల గండం తప్పినప్పుడే అరటి రైతులు ఊపిరిపీల్చుకోగలరు. తీవ్ర నష్టాలపాలైన అరటి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాల్సి ఉంది. దెబ్బతిన్న పంటలను గుర్తించి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని సాగురైతులు ఈ సందర్భంగా కోరారు.

అవగాహన ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) నిర్మాణంలో అందరం భాగస్వాములమోతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని వైఎంఆర్ కాలనీ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం వైద్యాధికారి నల్లబల్లి హిమబిందు ఆధ్వర్యంలో జరిగింది. ప్రతి నెల 3వ శనివారం ఈ కార్యక్రమం చేస్తారని అందులో భాగంగా ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి నెల ఒక థీమ్ ఇస్తారని ఈ నెలకు ఇ-చెక్ అనగా ఎలక్ట్రానిక్ వేస్ట్ ఇన్ చెక్ ఇచ్చారన్నారు. కావున ఆసుపత్రి, ఆఫీస్‌లలో పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను డిస్పోజ్ చేయాలని తెలిపారు. అలాగే మీ ఏరియాలలోని ప్రజలకు ఇ-చెక్ గురించి వివరించి వారి ఇండ్లలలో ఉన్న పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను డిస్పోజ్ చెప్పాలని అలాగే ప్రతి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపి ప్రతిజ్ఞ చేయించాచు. ఈ కార్యక్రమంలో సీఓ ఎంవి సుబ్బారెడ్డి మరియు సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

సహకార సంఘం ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ

విశాలాంధ్ర-రామసముద్రం: రైతుల గడ్డి విత్తనాలు సహకార సంఘం సొసైటీ ఎన్నికలకు సంబంధించి రైతుల నుంచి నామినేషన్లు ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శనివారం స్వీకరించారు. చెంబకూరులోని రైతుల గడ్డి విత్తనాలు ఉత్పత్తి సంఘం ఎన్నికల సంభదించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లా గడ్డి విత్తనాల ఉత్పత్తి సహకార సంఘం సొసైటీ రైతులకు సంబంధించిన ఎన్నికల్లో భాగంగా చెంబకూరు కేంద్రంగా,ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరిగింది. ఈ సొసైటీ ద్వారా 137 మంది రైతులు షేర్లద్వారా ఒక్కో షేర్ కు 500 రూపాయలు చొప్పున ఒక్కొరైతు నాలుగు షేర్లు పొందవచ్చును. అలా షేర్లు పొందిన 137 మంది రైతులకు ఎన్నికల్లో పాల్గొనేందుకు నామినేషన్లు స్వీకరించడం జరిగింది. ఈ నామినేషన్లు శనివారం 4 గంటల వరకు స్వీకరించడం జరిగిందని తెలిపారు. 9 మంది రైతులు డైరెక్టర్లకు నామినేషన్లు వేశారని తెలిపారు.వీరికి సోమవారం స్క్రూటినీలు పరిశీలించి అనంతరం డైరెక్టర్ లగా ఎన్నుకుంటారు. తర్వాత డైరెక్టర్లు అందరూ కలసి అధ్యక్షుడు, ఉపాధ్యాయులు ను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. డైరెక్టర్లకు నామినేషన్లు వేసిన వారిలో మనోహర రెడ్డి, వెంకటరమణ, నాగరాజ, వెంకటేష్, శివకృష్ణ, కృష్ణంరాజు, తిప్పన్న, నాగరాజులు వున్నారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో ఈఓపిఆర్డి గౌస్ బాషా, కార్యదర్శి రెడ్డి శేఖర్, మాజీ సర్పంచ్లు తిప్పన్న, క్రిష్ణమూర్తి, రామ్మూర్తి, రంగాని వెంకటేష్, రెడ్డెప్ప నాయుడు, కాపుల్లె వెంకటేష్, పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా నివాళులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన సర్దార్ శ్రీ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా స్థానిక బీసీ భవన్ నందు గౌడ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ దొంతా రామయ్య గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్‌ల ఆధ్వర్యంలో లచ్చన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లచ్చన్న విలువలతో కూడిన రాజకీయాలను నడిపి ఆంధ్ర రాష్ట్ర ఆవతరణ జరిపిన పిదప కూడ అనేక పర్యాయ ములు శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా వ్యవహరించి ప్రజా సమస్యలపై అధికార పక్షంలో ఉన్నా తానే ప్రతిపక్షంగా వ్యవహరించి పోరాటాలు నడిపి ప్రజల మన్ననలు పొందిన మహనీ యుడు అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటేశ్వర్లు, మదూరు ప్రసాద్, దొంతా వెంకట సుబ్బయ్య, కంపరాజు నరసింహులు, గడ్డమీద వెంకటరమణ, కంపరాజు నరసింహా, తిరుపేలయ్య, వెంకటరమణ, కొర్రపాటి సుబ్రమణ్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ వినూత్న సువార్త ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రన్ ఫర్ జీసస్ వినూత్న సువార్త సమైఖ్య ర్యాలీని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. క్రిస్టియన్ ఫోరమ్ ఆధ్వర్యంలో రామేశ్వరం మోరి దగ్గర నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలారి పుల్లయ్య, బోనం గురివి రెడ్డి, తలారి రమేష్, బాలయ్య, తలారి ప్రవీణ్, ధనరాజ్, పాస్టర్లు, కెసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మెన్ ద్వార్యల గురివి రెడ్డి, రామమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీమళ్ళీ అన్నట్లుగా ఉంది మోదీ పర్యటన: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రధాని మోదీ పర్యటనను గుర్తుకు చేసుకుంటే చెయ్యాలి చెల్లి మళ్ళీమళ్ళీ అన్నట్లుగా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ఎద్దేవాచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల2వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతికి శంఖు స్థాపన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రావడం హర్షనీయమై నప్పటికీ చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్టుంది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఎద్దేవ చేశారు. 2015 అక్టోబర్ 22 న విజయదశమి నాడు అమరావతి ప్రాంతం లోని ఉద్దండ రాయునిపాలెం వద్ద ప్రజల సమక్షాన పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ గారు ప్రధాన మంత్రి హోదాలో శంఖు స్థాపన చేశారన్నారు. మళ్ళీ మే 2న అదే పనికి శంకుస్థాపన చేయబోతున్నారని శంకుస్థాపన చేసి 10 సంవత్సరాలు అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వుండిపోయాయని విమర్శించారు. విభజన చట్టం సెక్షన్ 94 ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి. 10 సంవత్సరాలలో కంటి తుడుపుగా కేవలం రు 2500 కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. దీనికి తోడు రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం, దుగరాజ పట్నం ఓడ రేవు తదితర అంశాలన్నీ అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. మే 2న శంకుస్థాపన సందర్భంగా పైన పేర్కొన్న అంశాలపై ప్రధాన మంత్రి ప్రకటన చేయాలని, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

బీద రవిచంద్ర, శ్రీనివాసుల రెడ్డిలను సన్మానించిన చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన శాసనసమండలి సభ్యులు బీదా రవిచంద్రా యాదవ్, పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డిలను తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిలు పాల్గొన్నారు.

పాలక మండలి సభ్యులే ధర్నా చేస్తే ఎలా..?

విశాలాంధ్ర-వేంపల్లి: పంచాయతీ పాలక మండలి సభ్యులే ధర్నా చేస్తే ఎలా అని టిడిపి మండల కన్వీనరు రామమునిరెడ్డి ప్రశ్నించారు. వేంపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో పాలక మండలి అంతా వైసీపీ నేతలే ఉండి కూడ ధర్నా చేపట్టడం సిగ్గు చేటని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొడ్డి దారిన వచ్చి మేజర్ పంచాయతీలో వైసీపీ నేతలు పాలక మండలి సభ్యులుగా ఉన్నారని చెప్పారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి పంచాయతీ ఆకౌంట్ లో ఉన్న డబ్బులను చెక్ రూపంలో ఇవ్వకుండా నగదు రూపంలో ఇవ్వడం వలన ఇటీవల సస్పెండ్ కు గురికావడం జరిగిందని చెప్పారు. ఎలాంటి తప్పు చేయక పోయిన వైసీపీ నిర్వహకం వలనే అన్యాయంగా ఇఓ సస్పెండ్ అయ్యాడని చెప్పారు. అలాగే సర్పంచ్ కు చెందిన చెక్ పవర్ కూడ రద్దు అయ్యిందని చెప్పారు. వైసీపీ నేతలు చేపట్టిన ధర్నా చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నట్లు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పంచాయతీ అస్తవ్యస్తంగా మారడానికి వైసీపీ నేతలే కారణమని చెప్పారు. మంచి ఇఓను ఇక్కడికి బదిలీ చేస్తే ఆయనను కూడ ఫోన్ చేసి బెదరించిన ఘనత వైసీపీ నేతలదే అన్నారు. వైసీపీ నేతలు చేసిన పనులను కప్పు పుచ్చుకొనేందుకు టిడిపిపై అంభాడాలు వేయడం జరుగుతున్నదని చెప్పారు. ప్రజల చేత ఎన్నిక కాకుండా దొంగదారి రావడంతో పాలనపై అవగాహన లేకుండా పోయిందని చెప్పారు. వైసీపీ పాలనలో దశ, దిశ లేకుండా పోయిందని చెప్పారు. వైసీపీ పాలనలోనే వేంపల్లెలో త్రాగునీటి సమస్య, పారిశుధ్య సమస్య తలెత్తిదని చెప్పారు. పంచాయతీలో అవినీతి చేసింది వైసీపీ నేతలే అన్నారు. జిల్లా కలెక్టర్ వేంపల్లెకు మంచి పంచాయతీ కార్యదర్శిని నిన్నటి రోజు గుడ్ ఫ్రైడే సెలవు రోజైనా ఒక మంచి కార్యదర్శిని నియమించినట్లు తెలిసి వైసిపి నాయకులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని సోమవారం రోజు ఈవో గారు గ్రామపంచాయతీకి విధులు నిర్వర్తించడానికి వస్తున్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు మహమ్మద్, వేమ కుమార్, డక్కా రమేష్, శివ ఎదాల జగదీష్ పాల్గొన్నారు.

భగవద్గీతకు అంతర్జాతీయ గుర్తింపు హర్షణీయం

విశాలాంధ్ర-వేంపల్లి: శ్రీమద్ భగవద్గీతకు, భరత ముని రచించిన నాట్య శాస్త్రానికి ఐక్య రాజ్య సమితి కి చెందిన యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్ లో చోటు దక్కడం హర్షణీయం. మన ఘనమైన సంస్కృతి, జ్ఞాన సంపదకు లభించిన అంతర్జాతీయ గుర్తింపు భారతీయులందరికీ గర్వ కారణమని తులసిరెడ్డి కొనియాడారు.

స్వచ్ఛ సంకల్పంతో.. ప్రగతిని సాధిద్దాం..

స్వచ్ఛ మున్సిపాలిటీగా రాజంపేట ను తీర్చిదిద్దుతాం

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: స్వచ్ఛ ఆంధ్ర పాటిస్తే ఆరోగ్యాంధ్ర సాధ్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్ఎస్ రోడ్డు మీదుగా స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచంద్రా చేపడితే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి శనివారం స్వచంద్రా-స్వర్ణాంధ్ర - ఆరోగ్యాంధ్ర ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నారని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని అనుసరించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పీర్ మున్నీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ ఆఫర్లు ప్రకటించిన మలబార్ గోల్డ్ డైమండ్స్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లు ప్రకటించిందని షోరూం హెడ్ లెసన్ సత్యన్ తెలిపారు. ఈ శుభ సందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ, నమ్మకం శ్రేష్ఠతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆభరణాలను అందిస్తోందని పేర్కొన్నారు. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ %ు% అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు, వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు అందిస్తోందని తెలిపారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టడానికి, ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేయాలనుకునే ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10శాతం చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకోవచ్చుని పేర్కొన్నారు. బంగారం ధరల పెరుగుదల నుంచి రక్షణ పొందవచ్చుని తెలిపారు. బుక్ చేసిన రోజు మార్కెట్ ధర లేదా ఆభరణాలు తీసుకునే రోజు మార్కెట్ ధర - ఈ రెండింటిలో ఏది తక్కువైతే దానినే తుది ధరగా నిర్ణయిస్తారని చెప్పారు. తద్వారా కస్టమర్లకు సాధ్యమైనంత ఉత్తమ విలువ అందించబడుతుందని పేర్కొన్నారు.

ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న సిహెచ్ఓ సమస్యలపై

జీతాల విషయం లో ఎన్నో సమస్యలు

విశాలాంధ్ర:-కడప: కడప జిల్లాలోవైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద సి హెచ్ ఓ లుగా పని చేస్తున్న ఉద్యోగులకు 2 సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సంబంధించిన మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన శాంతియుతమైన నిరసన కార్యక్రమం లో భాగంగా ఈరోజు మా జిల్లా పరిధిలో కడపలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని ఏపీ ఎంసిఏ స్టేట్ సెక్రటరీ బి.సందీప్ కుమార్ మరియు ఏపీ ఎంసిఏ జిల్లా ప్రెసిడెంట్ జి. షీలా పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ6 సంవత్సరాలు దాటిన సిహెచ్ ఓ లను క్రమంబద్ధి కరించాలి, పతి నెలశాలరీతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్థికమైన మరియు ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిహెచ్ ఓ లు పాల్గొన్నారు.

హోంగార్డు మృతికి సంతాపం తెలిపిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు జి.శివకుమార్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు. రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శివకుమార్ అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. సుండుపల్లిలో తన ఇంట్లో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుండుపల్లి ఎస్ఐ యం.శ్రీనివాసులు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.అమరనాథ్ రెడ్డి, రాజంపేట సబ్ డివిజన్ హోంగార్డు ఇంచార్జి,వి. లక్ష్మిరెడ్డి, పోలీసు సిబ్బంది, సహోద్యోగులు విచారం వ్యక్తం చేసి సుండుపల్లి మండలం, కోడూరువాండ్లపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు ఉన్న ఆయన భౌతిక కాయానికి సంతాపం తెలిపారు.

క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్లు

రాష్ట్ర యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ అమలుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశాం అని రాష్ట్ర యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ పెంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్? లకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలను శనివారం విడుదల చేసిన ఆ ప్రకటనలో తెలియజేశారు. నారా లోకేష్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు, క్రీడాకారుల భవిష్యత్తు మా ధ్యేయం. ప్రణాళికాబద్ధంగా క్రీడాభివృద్ధికి కృషి ఈ విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్ సర్వీసులలో నేరుగా నియామక అవకాశాలు ఉంటాయని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేరుకున్నారు.

భావితరాల భవిష్యత్తు కోసం విద్యాలయం ఏర్పాటు

కళాశాల కరస్పాండెంట్ యర్రపురెడ్డి జయమ్మ

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని ఎం కె ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో భాగంగా విద్యాప్రదాత స్వర్గీయ మాజీ రెస్కో చైర్మన్ ఎర్రపరెడ్డి రవీంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు యర్రపరెడ్డి జయమ్మ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం మారుమూల గ్రామాల ప్రజలు అత్యున్నత స్థాయికి చేరాలని చదువు ఉద్దేశంతో కళాశాల ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థానాలలో నిలవాలని ఆకాంక్షించారు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేక గీతాలకు నృత్యాలు చేసి అలరించారు, ఈ కార్యక్రమంలో మిన్నంరెడ్డి గంగిరెడ్డి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో 2025 బి26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు రేపు 21వ సోమవారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజకుమార్ తెలిపారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు పొంది పరీక్షకు హాజరు కావాలన్నారు 9 గంటలకు ఏపీ మోడల్ స్కూల్ నందు హాజరు కావాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలో కొత్త చట్టాలు అమలు :సిఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల: ట్రాఫిక్ నిబంధనలో కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు సిబ్బంది మలకత్తువ వద్ద ట్రాఫిక్ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, తెలపడం జరిగింది. పట్టుబడితే వేయి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. గతంలో 100 రూపాయలు జరిమానం ఉండగా కొత్త చట్టం ప్రకారం వేయి రూపాయలు జరిమానా పెరిగిందన్నారు.

నోటి పరిశుభ్రతతోనే ఆరోగ్యం: డాక్టర్ శాంతి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో నోటి పరిశుభ్రతతోనే పరిశుభ్రమైన ఆరోగ్యం లభిస్తుందని రైల్వేకోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్యురాలు శాంతి పేర్కొన్నారు. ప్రపంచ నోటి ఆరోగ్య మాసోత్సావాలలో భాగంగా శనివారం ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంటి నొప్పి వస్తే తక్షణం సంబందిత డాక్టర్ ను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలన్నారు. వివిధ చెట్ల పుల్లలతో పంటిని శుభ్రం (వాష్) చేయడం మానుకోవాలన్నారు. పంటి సందులలో వ్యర్థాలు ఉంటే సున్నితంగా తొలగించుకోవాలని విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు. నోరు పరిశుభ్రతతోనే ఆనందమైన ఆరోగ్యం లభిస్తుందన్నారు. డాక్టర్లు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక పాటించాలని కోరారు. నోటి పరిశుభ్రత పట్ల నిర్లక్షం చేస్తే ప్రమాదకరం అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బుజ్జమ్మ, విద్యార్థిని విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆర్డినన్స్ రావడంతో

ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ, నాయకుల సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లె:- ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసి, 59 ఉపకులాలకు జనాభా దమాషా ప్రకారం న్యాయం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో తేవడం తో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ నాయకులు మదనపల్లె టౌన్, కుమారపురం నందు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్ఎస్పీ జాతీయ నాయకులు సొట్ట. నరేంద్ర బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై.రవి, ఎమ్ఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి ఆరేటి వాసు మాదిగలు వేర్వేరు గా మాట్లాడుతూ 70 సం,, ల మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికై 30 ఏళ్ల మంద కృష్ణ మాదిగ నాయకత్వం లొ ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటం, స్వాతంత్రోద్యమం తర్వాత అంతటి గొప్ప ఉద్యమం గా నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అండగా నిలిచిన మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి మోపూరి మనోహర్, కౌన్సిలర్ ప్రసాద్ బాబు, పట్టణ ఇంచార్జి రాజా, ఎమ్మార్పీఎస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి వేణు, ఎమ్ఎస్పీ మండల నాయకులు శ్రీరాములు, సుధాకర్, నాగన్న, దేగాని నర్సింహులు, శేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఆపరేషన్ కగార్ పై సదస్సు

ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు విశ్రాంత పీడీ గోపాల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల పైన జరుపుతున్న దమనకాండన నిరసిస్తూ నేడు జరగనున్న ఆపరేషన్ కగారు వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్, విశ్రాంత పిడి గోపాల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని సహజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దఖలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న యుద్ధమే ఆపరేషన్ కాగార్ అని ఆయన అన్నారు. దీన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు ప్రముఖ కార్మిక నేత ఐ ఎఫ్ టీ యు ప్రసాద్ ముఖ్య వక్తగా వస్తున్నారని తెలిపారు. అతనితోపాటు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, విరసం రాష్ట్ర నేత వరలక్ష్మి,సిపిఐ, సిపిఐ జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్, చంద్ర, ఏపీ సి ఎల్ సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలీ ఖాన్ తదితరులు పాల్గొననున్నారు. జిల్లాలోని ఆదివాసి ప్రజలపై జరుగుతున్న దమనకాండ ను ఖండించే వారంతా హాజరుకావాలని కోరారు.

లింగాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై ర్యాలీ

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌పై శనివారం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల పరిశుభ్రత అనే ఇతివృత్తంతో చేపట్టిన ఈకార్యక్రమంలో ప్రభుత్వకార్యాలయాల్లో,పాఠశాలల్లో, ఇళ్లలో ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా తొలగించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచినపుడే స్వచ్ఛాంధ్రప్రదేశ్ స్వప్నం సాకారం అవుతుందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో లింగాల ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లోకేశ్వరరావు, ఈవోఆర్డి ఫ్లోరెన్స్ ఫెబి, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య, లింగాల హైస్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఉపాధిహామీ ఏపీవో గంగరాజు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మండలకార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీరాముల పేటలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.శివప్రసాద్ రెడ్డి విజిట్ చేసి పరిశీలించారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం చేస్తామని, ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి నెల ఒక థీమ్ ఇస్తారని ఈ నెలకు సంబంధించి ఇ-చెక్ అనగా ఎలక్ట్రానిక్స్ వేస్ట్ ఇన్ చెక్ ఇచ్చారని తెలిపారు. సిబ్బంది మరియు ప్రజలందరూ మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్ ఖాన్‌కు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర -మదనపల్లె: రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ను బెంగళూరు వైట్ లీఫ్ కంపెనీ అధినేత లక్క మురళీమోహన్ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ మిత్రుడు పఠాన్ ఖాదర్ ఖాన్ ను రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నియమించడం సంతోషదాయమని ఇలాంటి మరెన్నో ఉన్నతమైన పదవులు రాబోయే రోజుల్లో రావాలని కోరారు. ఈ సందర్భంగా ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ తమపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని రాష్ట్ర ముఖ్యమంత్రికి రుణపడి ఉంటానని, అలాగే నా శ్రేయోభిలాషులు మిత్రుల సహాయ సహకారాలు ఇలాగే నాపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్, సుధాకర్, రామ్మూర్తి నాయుడు, తరిగొండ అలీ బాబాజా, యహసాన్ తదితరులు పాల్గొన్నారు

బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

విశాలాంధ్ర-రామసముద్రం: మండల కేంద్రమైన రామసముద్రంలో శనివారం పలు బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు కాలం చెల్లిన తినుబండారాలు ఉండడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు 11 తినుబండారాలు శాంపిల్స్ ల్యాబ్ పంపించినట్లు చెప్పారు ప్రజల ఆరోగ్యం పై చెలగాటమాడితే తప్పనిసరిగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ దాడుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారి సీతారామయ్య డాక్టర్ షమీం భాషా విఆర్ఓ రామచంద్ర ఎంపీహెచ్ ఈవో శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..

అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

నేలకొరిగిన అరటి పంటలను పరిశీలించిన పార్లమెంట్ అధ్యక్షులు: చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట : అకాల గాలి, వానలకు దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం కొల్లావారిపల్లె, మిట్టమీద పల్లి, శవనవారి పల్లెల్లో దెబ్బతిన్న పంట పొలాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని, రైతులకు అందించే నష్టపరిహారం ప్రభుత్వాదేశాల ప్రకారం అందుతుందని, అలాగే భీమా కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. చేతికొచ్చిన బిడ్డను కోల్పోతే తల్లిదండ్రులకు ఎంత బాధ కలుగుతుందో చేతికి వచ్చిన పంట నేలపాలైతే రైతుకు అంతే బాధ కలుగుతుందని, అటువంటి రైతు బాధ తెలిసిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం ఉందని, కావున నష్టపోయిన ప్రతి రైతు వెంటనే కోలుకునేలా ప్రభుత్వం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీర్ మున్నితో పాటు వివిధ శాఖల అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లెలో వైసిపి జెండా ఎగుర వేస్తాం

నిస్సార్ అహమ్మద్ గెలుపు కోసం పని చేస్తాం

విశాలాంధ్ర-మదనపల్లె: నిమ్మనపల్లె మండలంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే ఎన్నికలలో మదనపల్లెలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని నిమ్మనపల్లె మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులు ప్రకటించారు. శనివారం మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులు సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ కు పూలమాలలు వేసి, పూల బోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు. నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని, నిస్సార్ అహమ్మద్ ను ఎమ్మెల్యే చేస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజ, యూత్ ప్రెసిడెంట్ యోగానంద రెడ్డి, కార్యదర్శి ఖాదర్ భాష, బూత్ కమిటీ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజగోపాల్, రైతు విభాగ అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి (బాబు), వి ద్యార్థి విభాగం ప్రశాంత్, కో ఆప్షన్స్ సభ్యులు శారద రెడ్డి, నాగమణి, బిసిసెల్ రమేష్ బాబు, రామయ్య, చేనేత విభాగం రెడ్డి ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

మిట్స్‌లో కెరీర్‌లు అనే థీమ్‌తో హెచ్ ఆర్ నెక్ట్-2కె25

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లోని శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ విభాగం వారు క్యాంపస్‌ను కార్పొరేట్ కు అనుసంధానించడం, నైపుణ్యాలు, మనస్తత్వం మరియు రేపటి కోసం కెరీర్‌లు అనే థీమ్‌తో హెచ్ ఆర్ నెక్ట్ - 2కె25 ను నిర్వహించినారు. ఈ కార్యక్రమం విద్యార్థులు ప్రముఖ పరిశ్రమ నాయకులతో సన్నిహితంగా ఉండటానికి మరియు ఉపాధి మరియు కెరీర్ సంసిద్ధత యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యంపై అంతర్దృష్టులను పొందడానికి ఒక డైనమిక్ వేదికగా ఉపయోగపడింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సంస్థల నుండి వచ్చిన గౌరవనీయమైన వక్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ గోల్కొండ, వైస్ ప్రెసిడెంట్ - హెచ్ ఆర్ బీ పీ కంట్రోల్స్ డేటాసెంటర్స్ లిమిటెడ్, వి.ఎస్.ఎస్ పవన్ కుమార్, రిక్రూట్‌మెంట్ మేనేజర్ - లీడర్‌షిప్ హైరింగ్, ఎవోక్ టెక్నాలజీస్, డాక్టర్ లక్ష్మణ్ కుమార్ కొడుపాక, సీనియర్ డైరెక్టర్ - టాలెంట్ అక్విజిషన్, సదర్లాండ్, వసుమతి అద్వాంత్, సీనియర్ మేనేజర్ - హెచ్ ఆర్ , ఆల్టిర్ కిషోర్ కేడీపీఎన్, హెచ్ ఆర్ మేనేజర్, ఎన్విజన్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ లు పాల్గొన్నారు. వృత్తిపరమైన ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన సామర్థ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడంలో మిట్స్ కళాశాల యొక్క నిబద్ధతను వారు అభినందించారు. కార్యక్రమంలో ఈవెంట్ కో ఆర్డినేటర్ దస్తగిరి బాషా, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ, జయచంద్ర, ప్రవీణ్, సోమేష్ కుమార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా శనివారం నాడు ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా కదం తొక్కిన ముస్లింలు వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణ రద్దు చేయాలని, ముస్లింల ఆస్తులను కాపాడాలంటూ నినాదాలు చేశారు. హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ మట్టీ మసీద్ వీధి నుండి పుట్టపర్తి సర్కిల్ వరకు కొనసాగింది. అనంతరం శివాలయం సెంటర్‌కు చేరుకొని బహిరంగ సభ నిర్వహించారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంతో పాటు పలు ప్రజా సంఘాలు, మహిళలు మద్దతు ఇచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: వేసవిలో అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలను నివారించ వచ్చుని ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ పేర్కొన్నారు.అగ్నిప్రమాద వారోత్సవాలు ప్రారంభమైన 6 వ రోజున శనివారం అంబేద్కర్ నగర్ లో మరియు విజయ ప్రయివేట్ వైద్యశాలలో డెమో ద్వారా స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఆస్తి నష్టం,ప్రాణ నష్టం సంభవిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది శేషయ్య, వెంకట సుబ్బయ్య, కిరణ్ కుమార్, నవీన్ కుమార్, ప్రదీప్ కుమార్, గురుప్రశాంత్, సురేష్ హోంగార్డులు వెంకటేష్ రాజు, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొని స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల: దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని విద్యాసాగర్ లు సూచించారు. శనివారం వారు సిబ్బందితో కలిసి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ మధ్యకాలంలో జిల్లా లోని పలు చోట్ల ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లల్లో,బహిరంగ ప్రదేశాల్లో మహిళల వద్ద ఉన్న బంగారాన్ని ఎక్కువగా దొంగలు దోచుకెళ్తున్నారన్నారు. కావున ప్రజలు తమ ఇళ్లల్లో బంగారు,డబ్బు,విలువైన వస్తువులను ఉంచకుండా, లాకర్లలో దాచుకోవాలని సూచించారు. మహిళలు బంగారు ధరించి బయటికి వెళ్లే సమయంలో బయటికి కనపడకుండా బంగారును ధరించాలని వారు సూచించారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులు సంచరిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.

చిరుత మృతి ఘటనలో

అమాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గం

విశాలాంధ్ర-రాయచోటి: చిరుత పులి వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు రైతులు సమాచారం ఇస్తే సకాలంలో స్పందించకుండా చిరుత ప్రాణాలు పోవడానికి కారణమైన ఫారెస్ట్ అధికారులు సమాచారం ఇచ్చిన అమాయకులపై కేసు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణ పరిధిలోని రాయుడు కాలనీ వద్ద రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లె నియోజకవర్గ కేంద్రమైన మదనపల్లి మండలంలోని పొన్నెటి పాలెం గ్రామం సమీపంలో గత కొద్ది రోజుల క్రితం గ్రామంలో వేటగాళ్లు అడవి జంతువుల కోసం వేసిన ఉచ్చులో చిరుత పులి చిక్కుకుని చనిపోయిందన్నారు. ఈ అధికారులు తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి గంగాధర్ రెడ్డి, వెంకటరమణారెడ్డిలపై కేసులు బనాయించడం దారుణమన్నారు. చిరుతను కాపాడుకోలేక రైతులపై బురద చల్లుతారా అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతులు రామాంజనేయరెడ్డి, నరసింహులు, చిన్నప్ప తదితర రైతులు పాల్గొన్నారు.

నగరంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో సిఎస్ఐ సెంట్రల్ చర్చ్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మాన్ని సిఎస్ఐ సెంట్రల్ చర్చ్ పాస్టర్ విక్టర్ రాజు ప్రారంభించారు. చర్చి వద్ద నుండి ప్రారంభమై నగరంలోని ప్రధాన కూడళ్ల మీదుగా సాగి తిరిగి చర్చికి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేరుకుంది. ఈ సందర్భంగా పాస్టర్ విక్టర్ రాజు మాట్లాడుతూ ఏసు పుట్టుక, మరణం, తిరిగి లేచిన సందర్భంగా ఈ రన్ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చర్చి సెక్రటరీ మనోహర్ బాబు, ట్రెజరర్ డానియల్, స్త్రీల మైత్రి ప్రెసిడెంట్ స్వరూప రాజన్న, కార్యదర్శి శ్రీదేవి మునిరాజు, జాయింట్ సెక్రటరీ జంభారపు రాజామణి రాజు, చర్చి సభ్యులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

మహేష్ రెడ్డి కుటుంబాన్ని ఓదారుస్తున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మందలవారి పల్లి గ్రామం దండు వారి పల్లి రాజారెడ్డి కుమారుడు వైఎస్ఆర్సిపి క్రియాశీలక కార్యకర్త మహేష్ రెడ్డి ఇటీవల బెంగళూరులో బైక్ యాక్సిడెంట్లో ప్రమాదం గురై తిరుపతిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి స్వగ్రామం నకు వెళ్లి అతని భౌతిక దేహానికికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని తెలియజేశారు.

కేఎల్ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో

మాక్ పాలి సెట్ పరీక్ష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఈ నెల 30వ తేదిన జరగబోవు పాలి సెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థినుల కోసం శనివారం కే ఎల్ ఎం మహిళా ఇంజనీ రింగ్ కళాశాలలో మాక్ పాలి సెట్ పరీక్షకు విశేష స్పందన లభించిందనీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి రత్నమ్మ తెలిపారు. మాక్ పాలి సెట్ పరీక్ష పత్రాన్ని కరస్పాండెంట్ రాజేశ్వరి విడుదల చేశారనీ తెలిపారు. ఈ పరీక్ష నిర్వహించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ కే రాజేశ్వరి ,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి అభినందించారు. పరీక్షలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ ,అన్ని శాఖల విభగాదిపతులు,స్టాఫ్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రతో స్వర్ణాంధ్ర లక్ష్యం

విశాలాంధ్ర-సంబేపల్లె: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర లక్ష్యమని మండల విద్యాశాఖాధికారులు రమాదేవి, శ్రీనివాసులు ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సంబేపల్లి మోడల్ స్కూల్లో ప్రార్థన సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలోని చెత్తను తొలగించారు. ఫర్నీచర్ ను, పాత స్టేషనరీని, ఈ-వేస్ట్ పరికరాలను పరిశీలించి ఒక ప్రక్కగా సర్దిపెట్టారు. పరిసరాల పరిశుభ్రత పట్ల, స్వచ్ఛత పట్ల విద్యార్థుల దృక్పథం ఎలా ఉండాలనే దానిపై విద్యార్థులకు వివరించారు.

స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది పరిశ్రమల ఛైర్మన్ కె కోటేశ్వర చౌదరి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: సమాజంలో స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ ఛైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె) పిలుపునిచ్చారు. శనివారం కోడూరు టౌన్ లో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ప్రజల్లో చైతన్యం పెరగాలన్నారు.దేశంలో పచ్చదనం పరిశుభ్రత ప్రాధాన్యాన్ని మొట్టమొదట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్తించారన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమ చంద్రబాబు జీవితాశయం అన్నారు.అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలనతో ముందుకు పోదామన్నారు. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలలు,కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలను ప్రార్ధనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రధాన భాద్యత మన అందరిపైన ఉందన్నారు.శ్వాసకోశ వ్యాధులకు, క్యాన్సర్ కు కారణం అవుతున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిచ్చారు. పంచాయితీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఎఇ లు,జెఇ లు, స్టాఫ్ అందరూ కలిసి చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు.స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టోల్ గేట్ వద్ద ప్రతిజ్ఞ చేశారు.కోడూరు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సెక్రటరీ వివి ప్రసాద్ రావు చీపురు చేతపట్టి చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, డిఎల్ డిఒ నరసింహమూర్తి, ఎపిఒ మృత్యుంజయ నాయుడు, ఎంపిడిఓ కార్యాలయం ఎఓ నగలపాటి చంద్రబాబు,కోడూరు పంచాయితీ సర్పంచ్ బుడిగి శివయ్య, ఎపిఎం పందేటి వసుంధర, తెలుగుదేశంపార్టీ నాయకులు పోతురాజు నవీన్ కుమార్, నార్జాల హేమరాజ్,అంకిపల్లి భువనేశ్వర్, మల్లెం హెమంత్ కుమార్, హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ జుబైర్, సౌందర్య, పంచాయితీరాజ్ స్టాఫ్ ఇమ్రోజ్,ఖాలేషా,వెలుగు సిబ్బంది వంకాయల మహెష్, నారాయణ, మోడల్ మేకర్ జయమ్మ,ఐసిఆర్ పి మారె చంగల్ రాయులు పెద్ద ఎత్తున స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ బీరం విద్యాసంస్థల ప్రభంజనం

విశాలాంధ్ర - ఖాజీపేట : శుక్రవారం విడుదల జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో ప్రభంజనం సృష్టించారు. పర్సంటైల్ సాధించిన విద్యార్థులు వరుసగా ఎస్. కనిష్క , ఎల్.దుష్యంత్, వి. శ్రీరామ్, యమ్.మేఘశ్యామ్, బి. రాంకిషోర్, కె. దీప, సి.యోగానంద రెడ్డి, పి. హర్షవర్ధన్ , సి. జ్యోత్స్న, ఎం.తన్విత రెడ్డి, యు. జె.ఆర్ వైష్ణవి, వై. అనిల్ కుమార్ రెడ్డి, సి. శశాంక్, వి. సృజిత్లు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ శ్రమకైనా, సాధనకైనా విజయానికైనా, బీరం కళాశాల విద్యార్థులకు సాటి లేరు, రారు అని మరోసారి నిరూపించారని తెలిపారు. ఇలా వరుస విజయాలు మా విద్యార్థులు సాధించడం ఎంతో గర్వకారణమని వారు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ ఎన్ ఈ ఈ టి లో సీట్లు సాధించాలనే విద్యార్థుల కలలకు బీరం కళాశాల ఒక వేదిక అని, ఈ కళాశాలలో చేరి వారి కలల ను సాకారం చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు. రాబోయే కాలంలో ఎన్ఐటి ఐఐటి అంటే బీరం కళాశాల పేరు మాత్రమే బ్రాండ్గా మారుతుందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో బీరం పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అధికారుల ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - కలికిరి: స్థానిక మండల కేంద్రంలో శనివారం కలికిరి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పి ఆర్ డి ఈ మధుసూదనరావు, ఎంపీడీవో భానుమూర్తి రావు, సర్పంచ్ యోగేష్ రెడ్డి ఎల్లయ్యల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ- ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు ,అందులో భాగంగా మనం అంతా కలిసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా మన ఆంధ్రప్రదేశ్ను ముందుకు తీసుకువెళ్లడానికి మనం ముందుండాలని అన్నారు, అదేవిధంగా ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రతిజ్ఞను ప్రభుత్వ అధికారులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు ,అనంతరం రోడ్డుపై ర్యాలీని కూడా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుంధతి ,ఎం సి ఓ శంకర్, సి సి శంకర్ ,సచివాలయ కార్యదర్శులు ,టి ఏ లు ,సంఘమిత్రాలు, మహిళ పోలీసులు ,ఏఎన్ఎం లు, అంగన్వాడీ వర్కర్లు, విద్యార్థిని విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

కువైట్లో ఘనంగా ఆకేపాటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కువైట్ ఒమేరియా పార్క్ నందు రాజంపేట శాసన సభ్యులు, అన్నమయ్య జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వంద మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరపడం జరిగిందనీ గల్ఫ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో కన్వీనర్ గోవిందు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగరాజు , రెడ్డి సంఘం కువైట్ అధ్యక్షులు మరియు వైకాపా గల్ఫ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు నాయిని మహేశ్వర్ రెడ్డి , గవర్నింగ్ కౌన్సిల్ షేక్ రెహ్మతుల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కో కన్వీనర్ మర్రి కళ్యాణ్ సీనియర్ నాయకులు రమణా రెడ్డి , గోవిందు రాజు ,నరసింహ యాదవ్ , సబ్దార్ , లక్కీ అజీజ్ ,గజ్జల నర్సారెడ్డి , ఉదయ్ విక్రమ్ , హరినాథ్ యాదవ్ , అనేక మంది ఆకేపాటి అమరన్న అభిమానులు,పార్టీ కార్యకర్తలు హాజరయ్యి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

అగ్నిమాపక వారోత్సవాలలో ఆరవ రోజు

విశాలాంధ్ర:-కడప: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు ఉదయం కడప అగ్నిమాపక కేంద్రం పరిధి పాత రిమ్స్ ప్రాంగణంలోని హెూమియో పతి వైద్యశాల నందు డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బందికి కడప సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి. బసిరెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలో వారికి అవగాహన కల్పిస్తూ వారిచేతనే ప్రయోగపూర్వకముగా చేయించడం మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను డెమోల ద్వారా వివరించడం జరిగింది .అగ్ని ప్రమాదాలే కాకుండా విపత్తులు సంభవించినప్పుడు మా యొక్క సహాయం కొరకు సమాచారాన్ని వీలైనంత త్వరగా 08562-242299, 9963737191 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప అగ్నిమాపక సిబ్బంది, హెూమియోపతి వైద్యశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సాంబమూర్తి ,హెూమియో వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ ఆనందరావు, హెూమియో వైద్యులు మరియు శిక్షణ వైద్యులు పాల్గొన్నారు.

భూమి కలుషితం అయితే మానవ మనుగడకే ప్రమాదం

విశాలాంధ్ర-సుండుపల్లి: భూమి కలుషితమైతే మానవ మానవుడికి ప్రమాదమని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రూబీనా పేర్కొన్నారు స్వచ్ఛందర కార్యక్ర మంలో భాగంగా రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం చెట్లు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సరిఅయిన పద్దతిలో రి సైక్లింగ్ చేయాలని ప్రజలకు అవగాహనా కల్పిస్తూ మనం ఉపయోగించిన ఎలక్ట్రానిక్ వస్తువులు ఫ్రిజ్, వాషింగ్ మెషిన్,టీవీలు మ్యూజికల్ సిస్టమ్,ట్యూబ్ లైట్ మొదలైన ఎలక్ట్రానిక్ వ్యర్థలు సరియైన పద్ధతిలో విసర్జించక పోవడం వలన గాలి, నీరు,నేల కలిసితం అవుతాయి.నేల కలుసితం కావడం వలన సీసం పాదరసం,క్యాడ్మియం వంటి విషపూరితలు తయారు అయి ఆరోగ్యం మీద ప్రభావితం చేస్తాయి. కావున వాడిన ఎలక్ట్రానిక్ ఎక్కడ దంటే అక్కడ పారావేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రిద్దాం: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: పర్యావరణ పరిరక్షణ కోసం ఈ చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రిద్దామని మున్సిపల్ కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల పట్టణంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. అలాగే ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం నేరమన్నారు. చెత్తను చెత్త బండికి ఇవ్వాలన్నది మనందరి బాధ్యత అన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం కూడా అక్కడే ఉంటుందని రాముడు స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనందరం కలసి శ్రమిద్దామని పేర్కొన్నారు

ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో...

స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్ర మంలో భాగంగా "ఇ-చెక్" అనగా 'ఇ- వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతులలో రీసైకిల్ చేయటం' అనే అంశం మీద శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఇ-వ్యర్థాల్లో లెడ్, మెర్క్యూరీ తదితర హానికర రసాయనాలు ఉంటాయన్నారు. వీటి వల్ల భూమి, నీరు, గాలి కలుషితమై ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. దీనికి అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వం నేడు ఇ-చెక్ అనే అంశం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల వసతి గృహ పరిసర ప్రాంతాలలో ఉన్న బల్బులు, వైర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు.

వేంపల్లి వివేకానంద డిగ్రీ కళాశాలలో ...

ప్రభుత్వ ఆదేశానుసారంగా "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా "ఈ వ్యర్థాల పట్ల అవగాహన కలిగి వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను ,తిరిగి వినియోగించుటలో ఉన్న పద్ధతులను" ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల మీద స్లోగన్స్ తయారుచేసి విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

యుసిఐఎల్‌లో ముగిసిన భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం ఎమ్ తుమ్మలపల్లి యురేనియం ప్రాజెక్టులో ఈ నెల 14 నుంచి ప్రారంభమైన భద్రతా వారోత్సవాలు శనివారం విజయవంతంగా ముగిశాయి ప్రస్తుతం జరుగుతున్న జాతీయ అగ్నిమాపక భద్రతా వారం 2025లో భాగంగా మరియు 70వ ప్లాటినం జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని, తుమ్మలపల్లెలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్"అగ్నిమాపక భద్రత"పై విశిష్ట అతిథి ఉపన్యాసం నిర్వహించింది. కార్యక్రమానికి కడప జిల్లా అగ్నిమాపక అధికారి ఇనపాల ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అగ్నిమాపక భద్రతా వారోత్సవాలప్రాముఖ్యతను,ప్లాటినం జూబ్లీ పాముఖ్యతను హైలైట్ చేస్తూ అదనపు సూపరింటెండెంట్ (మిల్) విపిన్ కుమార్ శర్మ పరిచయ ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యుత్ అగ్ని భద్రత, గ్యాస్ కోత సంఘటనలు, అగ్నిమాపక పరికరాలు మరియు మరిన్ని అంశాలపై అగ్ని భద్రతా అవగాహనను వ్యాప్తి చేయడంలో ఉద్యోగులను నిమగ్నం చేశారు. ఆయన సహకారాన్ని గుర్తించి, ధర్మారావును మొమెంటో మరియు శాలువాతో సత్కరించారు. పాల్గొన్న వారందరితో పాటు నిర్వాహకుల మద్దతును అభినందిస్తూ అదనపు సూపరింటెండెంట్ (పర్యావరణం/భద్రత) రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పులివెందుల అగ్నిమాపక అధికారి సునీల్, విజయ్ కుమార్, ఎస్.కె.శర్మ, ఎన్.వి.రాజేష్, సి.వంశీకృష్ణ, దస్తగిరి, బాల అంకన్న, రాజేశ్వర, జె.డి.కన్నన్, హనుమయ్య, డి.వెంకట లక్ష్మి, సి.శాంత, ఎస్.అతియ, సి.అమూల్య, ఆర్.చంద్రకళ, ఆర్.చంద్రకళ, ఆర్.చంద్రకళ, ఈవెంట్ సమయంలో తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ- మానవహారం

విశాలాంధ్ర-సుండుపల్లి: గ్రామ పంచాయతీలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలు రకాలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఏమి చేయాలి ఈ (ఎలక్ట్రానిక్)వ్యర్థాలను సరైన రీతిలో పారవేయకపోవడం వలన భూమి మానవుల ఆరోగ్యం రెండు కూడా ఏ విధంగా దెబ్బతిస్తాయి,ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్వహించడానికి అనుసరించవలసిన జాగ్రత్తలు పర్యావరణం మరియు ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి అని ఈ(ఎలక్ట్రానిక్)వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం ర్యాలీ ఈ వ్యర్థాల సేకరణ, మానవహారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రతేక అధికారి,ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి ఎంఈఓ వెంకటేష్ నాయక్,ఏపిఓ,ఏపియం మండల స్థాయి అధికారులు ,పంచా యతీ కార్యదర్శి ఎస్ హెచ్ జి సంఘాలు ,లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు స్కూల్ టీచర్స్ మరియు ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని అన్ని పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఈ నెల 3వ శనివారం ""ఈ వేస్ట్ అనే థీమ్ తో స్వచ్ఛ దినోత్సవాన్ని నిర్వహించాలని తెలిపారు.శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ దినోత్సవ సందర్భంగా "థీమ్ తో చేపట్టాల్సిన అంశాలపై శుక్రవారం టెలీ కాన్ఫరెన్సు ద్వారా అధికారులకు ఆయన దిశా నిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, వీరనారాయణరెడ్డి, మండలాభివృద్ధి వెంగముని రెడ్డి,ఆయన మాట్లాడారు. మండలంలోని అధికారుమేరకు అన్ని మండలాలలో పంచాయతీ అన్ని కార్యాలయాల్లో సచివాలయంలోచేపట్టి, కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇతర సామగ్రి, , షెల్ఫులు, ఫైళ్లు మొదలైన వాటిని శు భ్రపరచాలని సూచించారు. ఇందులో భాగంగా బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల కోడలి సర్కిల్ నందు ఈ వేస్ట్ సేకరణకు ఏర్పాటు చేయాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశిం చారు. గ్రామస్థాయి అధికారులందరూ తమ కార్యాలయంలో ఉన్న ఈ వేస్ట్ ను తీసుకుని తమ సిబ్బందితో శనివారం ఉదయం 1030 గంటలకు రోడ్స్ సర్కిల్ వద్దకు విధిగా రావాలన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్కడి నుండి ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మల్లికార్జున విస్తరణ అధికారి, ఈవోపీఆర్డి, సురేష్,వెలుగు ఏపిఎం, పంచాయతీ కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శీలం నరసింహులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు

అరటి రైతులను ఆదుకుంటాం: టిడిపి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న ప్రతి అరటి రైతును ఆదుకుంటామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కమిటీ చైర్మన్ జోగి రెడ్డిలు స్పష్టం చేశారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేముల మండలం వేల్పుల గ్రామంలో గాలివాన బీభత్సానికి దెబ్బతిన్న అరటి తోటలను శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా సాగుకు వెచ్చించిన పెట్టుబడి తదితర అంశాలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దెబ్బతిన్న అరటి తోటలకు హెక్టారుకు 35000 వేల రూపాయల చొప్పున పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయాన్ని గత నెల 22వ తేదీన లింగాల మండల రైతులకు మంత్రి అచ్చం నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పులివెందుల ప్రాంతంలో అరటి తోటలతో పాటు మిగిలిన పంటల పరిస్థితిని కూడా టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారన్నారు. చంద్రబాబు కూడా సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. దెబ్బతిన్న ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందని వారు రైతులకు హామీ ఇచ్చారు.

ఏపీఆర్జేసీ, పాలీసెట్ నమూనా పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక సత్రంబడిలో శనివారం పాలిసెట్, ఏపీ ఆర్జేసీ ప్రవేశానికి సంబం ధించి నమూనా పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉచిత ఉపాధ్యాయ బృందం, స్నేహిత అమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో పై వాటికి సంబంధించి ఉచితంగా కోచింగ్ ఇస్తున్న విషయం తెలిసిందే. చాలా కాలంగా ప్రతియేట పదో తరగతి పరీక్షలు రాసిన పేద విద్యార్థులకు ఏపీఆర్జేసీ, పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించి ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. దీంతో చాలా మంది విద్యార్థులు ఉచిత కోచింగ్ సెంటరువైపే మొగ్గుచూపారు. ఈ క్రమంలో ఈ నెల ప్రారంభంలో ఉచిత కోచింగ్ సెంటరును ప్రారంభించారు. ఈ నెల 25 ఏపీఆర్జేసి అలాగే30వ పాలిసెట్ ప్రవేశ పరీక్షలనుప్రభుత్వం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థుల సామర్థ్యాలను,వారిలోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు నమూనా పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని సేవా సమితి అధ్యక్షులు రాజు వెల్లడించారు. ఈ దఫా కూడా ఏపీఆర్జేసీ, పాలిసెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తారని రాజు ఆకాంక్షించారు.

కనుల పండువగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని జి రెడ్డివారిపల్లి పంచాయతీలోని కొనికొండ్లపల్లెలో శనివారం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రాచారణతో భజంత్రీలతో సీతారాముల కళ్యాణం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణం తిలకించేందుకు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కనులారా సీతారాముల కళ్యాణం వీక్షించి తమ మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సీతారాముల గ్రామోత్సవం భజంత్రీలతో అంగరంగ వైభవంగా ఉంటుందని గ్రామ పెద్దలు తెలియజేశారు.

ప్లాస్టిక్ నిషేధించడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర- నందలూరు : ప్లాస్టిక్ కవర్ల నిషేధించడం మనందరి బాధ్యత అని సర్పంచ్ మోడపోతుల సుభాషిని,ఎంపీడీవో రాధాకృష్ణం రాజు లు అన్నారు. శనివారం మండలం లోని నందలూరు గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా నందలూరు పంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడపోతుల సుభాషిని మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకూడదు అన్నారు. మానవాళి మనుగడ వినాశానికి ప్లాస్టిక్ ప్రధాన కారణం అవుతుందని ఇందుకోసం ప్లాస్టిక్ కవర్లు నిషేధించి గుడ్డ సంచులు వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సునీల్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఈఓ నాగయ్య, హైస్కూల్ హెడ్మాస్టర్ రౌఫ్ బాషా, మోడపోతుల రాము తదితరులు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన కౌన్సిల్

విశాలాంధ్ర - జమ్మలమడుగు: గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా హిందువులకు మరియు ముస్లింలకు భోజనాలు ప్యాకెట్లను అందించినట్లు జమ్మలమడుగు తెలుగు కౌన్సిల్ చర్చి -1 సంఘము సెక్రెటరీ ఒరిగల రాజు పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని అనాధలకు,అన్నం లేని పేదలకు భోజనం ప్యాకెట్లను సహాయంగా అందించామన్నారు. ఈ సందర్భంగా సంఘ పాస్టర్ శీను మాట్లాడుతూ అనాధలకు,పేదలకు, భోజనం ప్యాకెట్లను అందించామంటే అది దేవునికి పెట్టినట్లు అవుతుందని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది అని అన్నారు. మా సంఘం సభ్యుల కానుకల మొత్తంలో నుంచి కొంత డబ్బు సహాయంతో కొందరికి భోజనం ప్యాకెట్లు ఇచ్చినాము అని తెలియజేశారు. ఈ పుణ్య కార్యక్రమం మా టిసిసి - 1 సభ్యులకు మేలు జరగాలని ఈ కార్యక్రమం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పాస్టర్ శ్రీను,సెక్రటరీ బరిగల రాజు,డికెన్.దాయాది రవిబాబు, మిడుతూరు ప్రసాదు, సంఘ సభ్యులు యామవరం యోనేష్, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి రామరాజు రామచంద్ర,రామ్మోహన్ లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికమవుతున్న ఒకవేళ మండల ప్రజలకు సౌకర్యవంతంగా చలివేంద్రాన్ని ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివరాం నాయుడు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, జనసేన వీర మహిళ రెడ్డిరాణి,శివ పాల్గొన్నారు.

ప్రాణ రక్షణకు ప్రథమ చికిత్స ఎంతో అవసరం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలో మానవులు ఉరుకులు పరుగుల జీవితంలో అకస్మాత్తుగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ రక్షణకు ప్రథమ చికిత్స ఎంత అవసరమని సంకల్ప హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.అనంతనాగ్ అన్నారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫస్ట్ ఎయిడ్ అనేది గాయపడిన లేదా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన వ్యక్తికి పూర్తి వైద్యసాయం అందే వరకు ప్రాథమికంగా ఇచ్చే చికిత్స. ఇది బాధితుని ప్రాణాలను రక్షించడానికి, స్థితిని నిలుపుకోవడానికి, మరింత ప్రమాదం నుంచి నివారించడానికి ఉపయోగపడుతుందని వివరించారు. (సిపిఆర్%-%కార్డియోపల్మనరీ రిసస్సిటేషన్) ప్రాముఖ్యతను వివరిస్తూ గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలు, మూర్ఛ, రక్తస్రావం, పాము లేదా పురుగు కాటులు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం ఎంత అవసరమో వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండటం అత్యవసరం. ఇది తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజానికి కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు సిపిఆర్ ప్రాక్టికల్ పద్ధతులు చూపించడమేకాకుండా, వారిచే చేయించి అవగాహన కల్పించారు. అలాగే కళాశాల తరపున డైరెక్టర్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఇంతియాజ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె.రెడ్డయ్య, విభాగ సభ్యులు గణేష్, హరినాధ, పావని పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ క్రింద
రెండు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరు::ఎంపిడివో

విశాలాంధ్ర-గాలివీడు: ఎస్సీ కార్పొరేషన్ క్రింద రెండు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరు అయినట్లు ఎంపిడిఓ జవహర్ బాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్,గ్రామీణ బ్యాంక్ ఒక్కొక్కటి చొప్పున రెండు యూనిట్లు మంజూరు అయ్యాయన్నారు. యూనిట్ విలువ రూ.3 లక్షలు కాగా ప్రభుత్వం రూ.1 లక్ష సబ్సిడీ ఇవ్వగా,బ్యాంక్ రూ.1.85 లక్షలు ఋణం మంజూరు చెయ్యనున్నది. మిగిలిన రూ.15 వేల రూపాయలు లబ్ధిదారుడు చెల్లించి ఎలక్ట్రిక్ ఆటోను పొందాల్సి ఉంటుందన్నారు. ఈ రుణాలతో ఎస్సీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ ఆధార్, కులధృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మే 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల కేంద్రంలోని సిఎస్ఐ(ఎస్పిజి), సిఎస్ఐ,మన్నా,హెబ్రోన్ చర్చిల సంఘాల పాస్టర్ల ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసస్(ఏసు క్రీస్తు కొరకు పరుగు)ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు రన్ ఫర్ జీసస్ నినాదాలతో క్రైస్తవులు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవాహారంగా నిలిచారు. రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్,రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావు,పాస్టర్ ప్రభాకర్, బ్రదర్ స్వామిదాస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-ముద్దనూరు : ముద్దనూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం సర్పంచు సరళ , డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు నిర్వహించారు . ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఉప్పలూరు గ్రామంలో ఎంపీడీఓ ముకుంద రెడ్డి ర్యాలీ నిర్వహించి, కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలతో కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి అందరిచేత ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

భావితరాల ఆరోగ్యమే
'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్':ఎంపిడివో

విశాలాంధ్ర-గాలివీడు: భావితరాల ఆరోగ్యం కోసమే 'స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎంపిడిఓ జవహర్ బాబు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి,ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ, ఇరిగేషన్ సిబ్బంది,ప్రభుత్వ బాలుర,బాలికల పాఠశాల విద్యార్థులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పారిశుధ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

గ్రామ దేవర కు రెండు లక్షల విరాళం

విశాలాంధ్ర-ముద్దనూరు: మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో 12 సంవత్సరాల అనంతరం జరుగుతున్న గ్రామ దేవర సందర్బంగా రెండు లక్షల విరాళం ఎంపీటీసీ కాంతమ్మ చేతుల మీదుగా బిజెపి మండల నాయకుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి చెన్నారెడ్డి గ్రామస్తులకు అందచేశారు. అలాగే రాజుల గురువాయిపల్లి గ్రామం శివాలయం కు గర్భగుడి బయట వరండాకు దాదాపు 10 చదరాల గ్రానైట్ ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజుల సురేంద్రనాథ్ రెడ్డి, చెన్నా రెడ్డి పల్లె గ్రామ పెద్దలు పెద్దయ్య, జయరాముడు, వెంకటాద్రి, బడుగు రమణ, కృష్ణయ్య, ఓబయ్య, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర-ముద్దనూరు: ప్రతి రైతు తమ పొలంలో భూసార పరీక్షలు (మట్టి నమూనాలు) తప్పనిసరిగా చేయించుకోవాలని ఎడి ఏ వి.వెంకట సుబ్బయ్య, ఏ.ఓ వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు .మండలం లోని శెట్టివారిపల్లె గ్రామంలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ తమ పొలాల్లో పోషకాల పరిమాణం,ఉదజని సూచిక,లవణ సాంద్రత,సేంద్రియ కార్బనం మొదలగు పోషకాలు ఎంత పరిమాణం లో ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకోవచ్చును అన్నారు..రైతులు స్వచ్ఛందముగా వచ్చి ఆర్ యస్ కె సిబ్బందిని కలసి భూసార పరీక్షలు చేసుకుని పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకొని పంటలు సాగు చేయాలి అన్నారు. కార్యక్రమంలోగ్రామ రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం..

స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ

విశాలాంధ్ర-కడప: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఈరోజు కడప నగరంలోని జిల్లా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వయంగా డి.ఎస్పీ సుధాకర్ చీపురు పట్టి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా జీవించడంతో పాటు దైనందిన విధులు మరింత చురుగ్గా నిర్వహించవచ్చని డి.ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌లు దారెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా 6వ రోజు జమ్మలమడుగు రోడ్డులోని హారిక హాస్పిటల్ నందు పనిచేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఏ క్లాస్, బీ క్లాస్, సీ క్లాస్, డీ క్లాస్ ఫైర్‌ల గురించి వివరించి పోర్టబుల్ అగ్నిమాపక పరికరాలైన వాటర్ టైప్ ఎక్స్‌టింగ్ విషర్, ఫోం ఎక్స్‌టంగ్ విషర్, డ్రై కెమికల్ పౌడర్ ఎక్స్‌టింగ్ విషర్, కార్బన్ డై ఆక్సైడ్ ఎక్స్‌టింగ్ విషర్ పనిచేయి విధానం గురించి వివరించి ప్రయోగాత్మకంగా చూపించారు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే భయపడి బయటకు రాకుండా దానిని ధైర్యంగా ఆర్పే ప్రయత్నం చేస్తూ అగ్ని మాపక శాఖకు సమాచారం ఇవ్వాలని తెలుపడం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి పరిస్థితులలో లిఫ్ట్ సౌకర్యం వాడకూడదని ఖచ్చితంగా తాపలు ఉపయోగించి క్రిందకు వచ్చే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రఘునాథ్, డా.రమేష్ మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

అదనపు ఎస్పీ ఎ.ఆర్ బి. రమణయ్య

విశాలాంధ్ర-కడప: రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య ఆధ్వర్యంలో ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జిల్లా పోలీసు కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఏ.ఆర్ అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు వీరేష్, శివరాముడు, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కరెంట్ బాదుడు...!

- అర్థం కాని లెక్కలతో అదనపు విద్యుత్ వేటు
- ట్రూ అప్, ఎఫ్పీపీసీఏ ఛార్జీలు అంటూ మరో బాదుడు
- స్థిర చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ సుంకం పేర్లతో వసూళ్లు
- ఆలస్యమైతే మరో వంద రూపాయలు అపరాధ రుసుం
- అధికార, ప్రతిపక్ష ప్రభుత్వాలు మీ వల్ల అంటే మీ వల్ల అంటూ ప్రజలపై కుచ్చుటోపీ
- అక్రమ వినియోగదారులపై చర్యలు శూన్యం



విశాలాంధ్ర-గాలివీడు: ఫ్యాన్ వేయాలంటే భయం, టీవీ చూడాలన్నా భయం, ఏసీ ఆన్ చేయాలంటే మరొక భయం ఇన్ని భయాలు ఉన్నా నెల చివరిలో మాత్రం వేలకు వేలు కరెంటు బిల్లులు వస్తూనే ఉన్నాయి. మేం వాడటం లేదని కొట్టుకుంటున్న బిల్లు వస్తే కట్టాల్సిందే అంటూ అధికారుల ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మేము వినియోగించని కరెంటుకు ఎందుకు కడుతున్నామో తెలియక అర్థం కాక కరెంటు బిల్లును చూసుకుంటూ నిద్రలేని రాత్రులు సామాన్య ప్రజలు గడుపుతున్నారు. 400 రూపాయలు వచ్చే కరెంటు బిల్లు నాలుగు వేల రూపాయలకు ఎందుకు పెరుగుతుందో తెలియటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ రాజకీయ నేతలు ఒకరిపై ఒకరు నిందారోపణలు వేసుకుంటున్నారే తప్ప ప్రజా సమస్యలు పట్టడం లేదు. సామాన్య మానవుడికి మాత్రం కరెంటు బిల్లులు గుదిబండగా మారాయి. సాధారణంగా విద్యుత్ బిల్లు రాగానే ఎంత వచ్చింది, ఎంత కట్టాలి అన్న ఆలోచనలోనే వినియోగ దారుడు ఆలోచిస్తారు. అయితే కరెంటు వినియోగించ కుండానే అధిక కరెంటు బిల్లులు రావడంపై సర్వత్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా కరెంటు బిల్లులో స్థిరచార్జీలు కస్టమర్ చార్జీలు, విద్యుత్ కొనుగోలు ఖర్చు ఇతర చార్జీలతో కరెంట్ బిల్లులు వస్తూ ఉంటాయి. అయితే 2022. సంవత్సరంలో వాడిన కరెంటుకు మేము బిల్లు కట్టాము కదా అన్నా సరే చార్జీల రూపంలో మరో బాదుడు కరెంటు బిల్లు దర్శనమిస్తుంది. వాటిని ట్రూ అప్ చార్జెస్ అంటారు. ఇలాంటి బాదుడు గత ప్రభుత్వంలో కూడా సామాన్య వినియోగ దారులపై పడ్డాయి. కరెంటు చార్జీలకు సర్దుబాటు పేరిట ఎఫ్‌పిపిసిఏ పేరిట వినియోగదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఈ కరెంటు లెక్కలు అర్థం కాక సామాన్య ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. గతంలో వినియోగించిన కరెంటుకు ఇప్పుడు కట్టడమేమిటంటూ ఆలోచనలో పడ్డారు. ఇదిలా ఉంటే అద్దె ఇంట్లో నివాసం ఉండే వారికి అద్దె షాపులో ఉండే వారికి మరింత భారం పడుతుంది.గతంలో వినియోగించిన వినియోగదారుడు వేల రూపాయల్లో కరెంటు వినియోగం చేస్తే ఆ కరెంటు బాదుడు ప్రస్తుతం ఆ దుకాణంలో ఉన్న వినియోగదారుడుపై పడుతుందే కానీ కరెంటు వినియోగం జరగకపోయినా బిల్లు కట్టవలసిందే. ప్రధానంగా దుకాణదారులు అయితే వారు చేసే వ్యాపారాల రీత్యా కరెంటు బిల్లులు వస్తూ ఉంటాయి. అవి తెలియక వినియోగదారులు నూతనంగా దుకాణాల్లో చేరి విద్యుత్ భారం తమపై వేసుకుంటున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఏప్రిల్ నెలలో 5000 బిల్లు వస్తే ఈ సంవత్సరం కూడా దాన్ని లెక్కలోకి తీసుకొని విద్యుత్ వినియోగ చార్జీలు మోపుతున్నారు.

ఎంతోమంది వినియోగదారులు మేము ఇంట్లో ఒక లైటు ఒక ఫ్యాను మాత్రమే వేసుకుంటున్నామని, అయినా వెయ్యి రూపాయల బిల్లు ఎందుకు వస్తుందంటూ విద్యుత్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పథకాలకు విద్యుత్ వినియోగం ఆధారంగా పథకాలు ఇస్తామని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ప్రభుత్వంలో సైతం విద్యుత్ వినియోగం పైనే పథకాలను పంపిణీ చేస్తామని తెలుపుతున్నారు. తమకు సంబంధం లేకుండా వినియోగం లేకపోయినా విద్యుత్ వారాలు పడటంతో పాటు ప్రభుత్వం అందిం చవలసిన పథకాలు కూడా దూరం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాకుండా ప్రతి సంవత్సరం ఏదో ఒక పేర్లతో గ్రిడ్ చార్జెస్ లాస్ గెయిన్, ఫిక్స్ చార్జెస్, మినిమం చార్జెస్ అంటూ. కరెంటు బిల్లు లో దర్శనమిస్తూ ఉంటాయి. ఈ అర్థం కాని కరెంటు బిల్లుల గందరగోళం సామాన్య ప్రజల్లో అర్థం కానీ, సమాధానం లేని ప్రశ్నగా మారి పోయింది. ఇదంతా ఒక ఎత్తు అయితే విద్యుత్ బిల్లు కొన్ని రోజులు ఆలస్యంగా కడితే అపరాధ రుసుము కింద రూ.100 రూపాయలు జరిమానా విధిస్తారు. ఆ వంద రూపాయలు ఎవరి ఖాతాలో వెళతాయో అర్థం కాక సామాన్య ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. అదే స్థాయిలో పెద్ద పెద్ద పరిశ్రమలకు కరెంటు వినియోగం ఎక్కువగా ఉంటుంది వాటితో పాటు ప్రభుత్వానికి తెలియకుండా అనుమతులు లేకుండా ఆక్వా రంగాలలోనూ కొన్ని పరిశ్రమలకు విద్యుత్ వినియోగం జరుగుతూనే ఉంటుంది. అదే స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రైవేటు ఫంక్షన్లకు విద్యుత్ ను వినియోగిస్తారు. వీటికోసం ముందస్తుగా బ్యాంకుల్లో డీడీలు తీయవలసి ఉంటుంది. అయితే నామమాత్రపు డీడీలు తీసి ప్రభుత్వానికి భారీ గండి కొడుతూ కరెంటు అధికారులు తమ సొంత జోబుల్లోకి ఆ ధనాన్ని తీసుకుంటున్నారని ఆ కరెంటు వినియోగమంతా మాపై పడుతుందంటూ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెద్ద ఫంక్షన్లకు పరిశ్రమలకు అందించే కరెంటుపై తనిఖీలు లేకపోవడం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. పరిశ్రమల వద్ద నుండి పెద్ద పెద్ద వ్యాపార రంగాల నుండి భారీగా ముడుపులు అం దుతున్నాయని వార్తలు కూడా జోరందుకున్నాయి. అయితే వినియోగదారులనే లక్ష్యంగా కాకుండా అక్రమ వినియోగంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆ భారం తమపై పడకుండా చూడాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

స్వచ్ఛ దివస్‌లో భాగంగా.. రిమ్స్‌లో 'ఈ-చెక్' కార్యక్రమానికి శ్రీకారం

డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి

విశాలాంధ్ర-కడప: స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ కలెక్టర్ రంగ స్వామి పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా జిజిహెచ్ రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవితో కలిసి డిప్యూటి కలెక్టర్ రంగ స్వామి 'ఈ-చెక్' (ఎలెక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ) కార్యక్రమాన్ని కడప జిజిహెచ్ రిమ్స్ ఆసుపత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ వై.శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎంఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ రంగ స్వామి మాట్లాడుతూ.. స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారాన్ని 'ఈ-చెక్' థీమ్ తో మనం వాడిన ఎలెక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలను సేకరించే కార్యక్రమంను చేపట్టడం జరుగుతోందన్నారు. ఆ మేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేద్దామన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతూనే ఉంటారని, వాటి వ్యర్థాలను మన నివాస ప్రదేశాల్లో ఉంచుకోవడం ఎంతో ప్రమాదకరం అన్నారు. మన పరిసరాలను కూడా అవి విషపూరితం చేస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. రిమ్స్ లోని ప్రతి డిపార్ట్మెంట్, పరిపాలన విభాగంలో ప్రతి కార్యాలయంలో ఈ ఎలెక్ట్రానిక్ వ్యర్థం సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా.. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై రిమ్స్‌కి వచ్చే ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జివి.రమాదేవి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రా దివస్ గా నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదికూడా.. మన జిల్లా నుండే మూడు నెలల క్రితం అమలు కావడం శుభపరిణామం అన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా, మన జిల్లాను స్వచ్ఛమైన కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ రిమ్స్ వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, శానిటేషన్ మరియు సెక్యూరిటీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.